సంగారెడ్డి
నమస్తే తెలంగాణ
మంగళవారం 8 ఏప్రిల్ 2025
TUESDAY, APRIL 8, 2025

## డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలి




నల్లవల్లిలో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

గుమ్మడిదల, ఏప్రిల్ 7 : డంపింగ్‌యార్డు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న రిలే నిరాహారదీక్షలు 62వ రోజుకు చేరుకున్నాయి. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో డంపింగ్‌యార్డు నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేసి ఇక్కడి గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంతో పాటు నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారానగర్ గ్రామాల్లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 62వ రోజుకు చేరుకున్నాయి. ఇందులో గ్రామాలకు చెందిన రైతు జేఏసీ నాయకులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారానగర్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి



నూతన ఆలయ చైర్మన్‌కు సన్మానిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

ఝరాసంగం,ఏప్రిల్ 7 : దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని, సనాతన ధర్మం, హిందూ సాంప్రదాయాలపై ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ నూతన ఆలయ చైర్మన్‌కు సూచించారు. సోమవారం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాగంగం కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైనా చంద్రశేఖర్ పాటిల్, 11 మంది ధర్మకర్తలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, కేతకీ ఆలయ మాజీ చైర్మన్ నరసింహా గౌడ్, నాయకుడు నమ రవికిరణ్ ఉన్నారు.

## వైభవంగా రాముల వారి పట్టాభిషేకం



సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేంద్ర శర్మ సిద్ధాంతి సమక్షంలో, మాజీ కౌన్సిలర్ రామప్ప ఆధ్వర్యంలో సోమవారం రాములోరి పట్టాభిషేకం వైభవంగా జరిగింది.

-సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 7

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో రాజశేఖర్

జహీరాబాద్, ఏప్రిల్ 7 : మండలంలో అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు రాజీవ్ వికాసం పథకానికి 311 మంది దరఖాస్తులు చేసుకోవాలని న్యాల్‌కల్ మండల అభివృద్ధి అధికారి రాజశేఖర్ తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో స్వ యం ఉపాధి కల్పన కోసం నిరుద్యోగ యువ తీ, యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం గడువును పెంచిందన్నారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద బీసీలు 121,ఎస్సీలు 150, ఎస్టీలు 6, మైనార్టీ(ముస్లిం) 34 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# ప్రజావాణికి 65 అర్జీలు

### స్వీకరించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : మార్టిగేజ్ చేసిన ప్లాట్లను రిలీజ్ చేయడంలో చేతివాటం చూపిన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన ఆహ్మద్ అధికారులకు అర్జీని అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి వారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 65 అర్జీలు అందాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారులకు అందజేసి వాటిని సకాలంలో పరిష్కరించాలని కోరారు. ఆయా అర్జీలను స్వీకరించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో వెల్టూరు వాసి అర్జీని ఇస్తూ సదాశివపేట మండలం నాగ్సాన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో అవకతవకలకు పాల్పడడంతో పాటు సంబంధిత వెంచర్ వారు మార్టిగేజ్ చేసిన ప్లాట్లను రిలీజ్ చేయడంలో చేతివాటం చూపిన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి శుభగృహ వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించి వారికి మార్టిగేజ్ చేసిన భూమి, ప్లాట్లను ముందస్తుగా రిలీజ్ చేసి అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపించారు. అవినీతికి తరుచూ పాల్పడుతున్న కార్యదర్శులను సస్పెండ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్డీవో రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీతో ప్రమాదాలు



పైప్‌లైన్ లీకేజీతో బురదమయంగా మారిన రోడ్డు

నారాయణఖేడ్, ఏప్రిల్ 7 : నారాయణఖేడ్ మండలం ర్యాకల్, చల్లగిద్ద తండాల మధ్య మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో నీరు రోడ్డుపైకి చేరి బురదమయంగా మారడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుందన్నాయి. నారాయణఖేడ్- సిర్గాపూర్ డబుల్‌లేన్ రోడ్డు పనులు కొనసాగుతుండగా లీకేజీ అయిన పైప్‌లైన్ నీరు రోడ్డుపైకి వస్తుండడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీని సరిచేయాలని కోరుతున్నారు.

## చలివేంద్రాలు ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్‌కుమార్

రామచంద్రాపురం, ఏప్రిల్ 7 : వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు తప్పనిసరని బీఆర్ఎస్ నాయకుడు, ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్ కుమార్ అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి, వెలిమెల గ్రామాల్లో ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌కే ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శంషోల్లాపూర్‌లో సప్తాహ భజన కీర్తనలు



న్యాల్‌కల్ మండలంలోని శంషోల్లాపూర్‌లోని హనుమాన్ మందిరంలో సోమవారం సప్తాహ భజన కీర్తనలు నిర్వహించారు. షిఫ్టుల వారీగా 24 గంటల పాటు భజన కీర్తనలను చేపడుతున్నారు. వచ్చే నెలలో హనుమాన్ జయంతి వేడుకలను వరకు సప్తాహ భజనను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. -జహీరాబాద్, ఏప్రిల్ 7

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రామ్ ఎంతో దోహదపడుతుందని కంది మండల విద్యాధికారి జోగప్ప అన్నారు. కంది మండలంలోని ఆరు యూపీఎస్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సోమవారం ఐఐటీ హైదరాబాద్‌లోని దేవ్ స్కూల్‌ను సందర్శించారు. ఉపాధ్యాయులతో పాటు ఆరుట్ల, కౌలంపేట్, ఎద్దుమైలారం, ఉత్తర్‌పల్లి, మక్త అల్లూర్, జూల్‌కల్ యూపీఎస్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

-కంది, ఏప్రిల్ 7

## స్పీడ్ బ్రేకులకు రంగులు



మేళసంగం చౌరస్తాలో స్పీడ్ బ్రేకులకు రంగులు వేస్తున్న కుత్బోద్దీన్

మునిపల్లి, ఏప్రిల్ 7: రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు తమ వంతు కృషి చేస్తూ మండలంలోని మేళసంగం గ్రామ చౌరస్తాలో గల స్పీడ్ బ్రేకులను పసికట్టేందుకు రంగులు వేయించినట్లు మునిపల్లి బీఆర్ఎస్ మండల నాయకులు కుత్బోద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని మేళసంగం చౌరస్తాలోని స్పీడ్ బ్రేకులకు రకారకల రంగులు వేసినట్లు తెలిపారు. మేళసంగం చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకులు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురికావడంతో సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకులకు రంగులు వేయించారు. రోడ్డుపై గల స్పీడ్ బ్రేకుల వద్ద సూచిక బోర్డుల మదిరిగా వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలిగించేందుకు రంగులు వేసి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకున్నందుకు కుత్బోద్దీన్‌ను అం దోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అభినందించారు.

## విజేతలకు బహుమతులు అందజేత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్

మునిపల్లి, ఏప్రిల్ 7 : క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ అన్నారు. మండలంలోని బుధేరాలో నిర్వహించిన (బీపీఎల్) బుధేరా ప్రీమియం లీగ్ సీజన్-5 టోర్నమెంట్ రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోయిని మల్లేశం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. సోమవారం టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నాయకులు సాయికుమార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు.. ఓటములు సహజమని ఓటమి పాలైన జట్టు వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలన్నారు. టోర్నమెంట్ దాతలు మొదటి బహుమతి నగదును రూ.10 వేలు బుధేరా గేమ్ చేంజర్ జట్టు సభ్యులు మల్లేశం, ద్వితీయ స్థానం నగదు రూ.5 వేలు బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు ఆనంద్‌రావు అందజేసినట్లు తెలిపారు. అనంతరం టోర్నీ విజేతలుగా నిలిచిన బుధేరా జట్టుకు రూ.10వేలతో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.50 వేలతో పాటు ట్రోఫీలను అందించారు. టోర్నమెంట్‌ల్లో క్రీడాకరులుకు ట్రోఫీలను అందించిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జట్టు సభ్యుడు మల్లేశం దాతలను శాలువలతో సన్మానించారు.

## బీఆర్ఎస్ నేతకు సన్మానం



ఆదర్శ్ రెడ్డి ని సన్మానిస్తున్న అమీన్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు

రామచంద్రపురం ఏప్రిల్ 7 : పటాన్ చెరువు నియోజకవర్గ బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్‌గా నియామకమైన ఆదర్శ్‌రెడ్డిని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. నాయకులు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరు గోపాల్ ముదిరాజ్, ప్రమోద్‌రెడ్డి, రాజు, జగదీశ్వర్, ఉన్నారు.

## మహిళా శక్తికి, టెక్నాలజీ తోడైతే మరింత అభివృద్ధి

### కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : మహిళా శక్తికి టెక్నాలజీ తోడైతే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో 'నమో డ్రోన్ ది కిసాన్ డ్రోన్ ఆపరేటర్' శిక్షణపై హెటిరో, సింక్రో, ఫ్లయింగ్ వెడ్జ్ కంపెనీల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. డ్రోన్ శిక్షణను రాష్ట్ర స్థాయిలో మొదటిసారిగా మన జిల్లాలోనే ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ శిక్షణ క్షేత్ర స్థాయి లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశం లో డీఆర్డీవో జ్యోతి, అదనపు డీఆర్డీవో జంగారెడ్డి, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కొండాపూర్, ఏప్రిల్ 7 : మండల పరిధిలోని అనంతసాగర్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ చందానగర్ డైరెక్టర్ సుభాష్‌కర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. ప్రధానోపాధ్యాయరాలు జయలక్ష్మి, రోటరీక్లబ్ సిబ్బంది రంజింత్, ఆదిత్యరెడ్డి, గోపికృష్ణ, వైద్యులు హరికిషన్, అఖిలారెడ్డి, అలేఖ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తారా కళాశాలలో..**

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తారా ప్రభుత్వ, మహిళా ప్రభుత్వ కళాశాలల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెల్త్ క్లబ్, ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు.

## మన్సూర్‌పూర్‌లో నీటి సమస్యను పరిష్కరించాలి

నారాయణఖేడ్, ఏప్రిల్ 7 : నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మన్సూర్‌పూర్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్ అధికారులను కోరారు. మన్సూర్‌పూర్‌లో బోరుబావులు ఎండిపోవడానికి తోడు మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు స్పందించి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అమీన్‌పూర్ ఏప్రిల్ 7 : గుర్తు తెలియని వ్యక్తి గుంతలో పడి మృతి చెందిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం .. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్ ప్రాంతంలోని ఓ క్వారీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం నీళ్లలో గుర్తించారు. మృతదేహం ఎడమచేతి పైన యాదమ్మ అని టాట్యూ రాసి ఉన్నది. వివరాలకు ఫోన్ నెం బర్లు, 8713656728, 8712 581445, పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## రెవెన్యూ అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

జహీరాబాద్, ఏప్రిల్ 7 : రెవెన్యూ అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని జహీరాబాద్ మండల తహసీల్దార్ దశరథ్ సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని రైతులకు సంబంధించిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా డీజిల్ దందా..

- ట్యాంకర్లు, లారీల నుంచి తక్కువ ధరకు డీజిల్ సేకరణ
- లాభాలను ఆర్జిస్తున్న దళారులు
- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు



తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని మాడ్గి గ్రామ శివారులో మూతపడిన బంకుల పక్కనే డీజిల్ సేకరించే దళారుల అడ్డాలు

జహీరాబాద్, ఏప్రిల్ 7 : డీజిల్ అక్రమ రవాణాతో దళారుల కాసుల పంట పండుతోంది. సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ-కర్ణాటక సరిహద్దు రాష్ట్రా ల మీదుగా ఈ దందా సాగుతున్నది. అక్రమ రవాణా నియంత్రించాల్సిన అధికార యం త్రాంగం పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు ఆడిందే ఆటగా సాగుతున్నది. ఈ అక్రమ దందాతో తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని చాలా చోట్ల డీజిల్, పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. కర్ణాటకలో డీజిల్ ధర తక్కువగా ఉండడంతో రాజకీయ అండదండలున్న అక్రమార్కులు అక్కడి నుంచి డీజిల్ తీసుకువచ్చి, తెలంగాణ ప్రాంతంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రాజకీయ పలుకుబడితో దళారులు తమ ట్యాంకర్ల ద్వారా కర్ణాటక నుంచి డీజిల్ తెచ్చి ఇక్కడ అమ్ముకుంటున్నారు. డీజిల్ ధర తెలంగాణ కంటే కర్ణాటకలో లీటర్‌కు రూ. 7 వరకు తక్కువగా ఉంది. దీంతో బంక్‌ల నిర్వాహకులు అధిక సంపాదన కోసం ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకున్నారు.

**తక్కువ ధరకు డీజిల్ సేకరణ :** హైదరాబాద్-ముంబయి జాతీయ రహదారిపై ఉన్న తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో దళారులు లారీలు, ట్యాంకర్ల నుంచి తక్కువ ధరలకు డీజిల్ సేకరిస్తున్నారు. ఒకవైపు బడాబాబులు రాజకీయ పలుకుబడి, అధికార వర్గాల మద్దతుతో అక్రమార్కులు ఏకంగా ట్యాంకర్ల కొద్ది డీజిల్‌ను తరలిస్తే మరో వైపు లారీల డ్రైవర్ల స్నేహం ముసుగుతో దళారులు డీజిల్ సేకరించి అమ్ముకుంటున్నారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఈ దందాను సాగిస్తున్నారు. ఫలితంగా ప్రభు త్వ అదాయానికి భారీగా గండి పడుతున్నది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు తగు చర్యలు తీసుకొని అక్రమ డీజిల్ దందాను అరికట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు కోరుతున్నారు.

## జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

సిద్దిపేట,ఏప్రిల్ 7: మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలని బీసీ సంఘాల జిల్లా నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, లక్కరసు ప్రభాకర్ వర్మ, మాజీ ఎంపీపీ ఒగ్గు బాలమల్లు కర్ణె కంటి నవీన్ గౌడ్, మామిండ్ల ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కలెక్టర్ మను చౌదరి బీసీలకు కార్యక్రమం నిర్వహించడానికి బడ్జెట్ లేదని మాతో ప్రస్తావించడంతో బీసీ సంఘాలు నిరసన వ్యక్తం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తూ బీసీలను చిన్నచూపు చూస్తుందన్నారు. బీసీలకు బడ్జెట్లలో కేటాయించే నిధులు నామ మాత్రమే అయినా ఆనిధుల్లో నుంచి మహనీయుల జయంతి కార్యక్రమాలకు ఖర్చు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆకుల ప్రశాంత్, తొట్ల పరుశ రాము లు ముదిరాజ్, బొల్లు రాము యా దవ్, శ్రీనివాస్‌గౌడ్, వేముల నగేశ్, ఈర్ల సత్తయ్య ముదిరాజ్, మండల ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ల బాధ్యతలు స్వీకరణ



గుమ్మడిదలలో రేషన్‌షాపు తనిఖీ చేస్తున్న తహసీల్దార్ పరమేశం

గుమ్మడిదల, ఏప్రిల్ 7: మండల తహసీల్దార్‌గా సంగారెడ్డి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఏవో నుంచి బదిలీపై వచ్చిన నూతన తహసీల్దార్ పరమేశం సోమవారం గుమ్మడిదల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని రేషన్ షాపులను తనిఖీ చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ పరమేశం మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

### కంది తహసీల్దార్‌గా ఆశాజ్యోతి



కంది తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆశాజ్యోతి

కంది, ఏప్రిల్ 7 : కంది మండల తహసీల్దార్‌గా ఆశా జ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మునిపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆశాజ్యోతి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన విజయలక్ష్మి సూపరింటెండెంట్-హెచ్ ప్రొటోకాల్ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగుల వివరాలు, పనితీరుపై ఆరా తీశారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

### మునిపల్లి తహసీల్దార్‌గా గంగభవానీ



బాధ్యతలు స్వీకరిస్తున్న గంగభవానీ

మునిపల్లి, ఏప్రిల్ 7 : మునిపల్లి నూతన తహసీల్దార్‌గా గంగభవానీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మునిపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా లబ్ధిదారులే రావాలన్నారు. ఉప తహసీల్దార్ కృపానందం, ఆర్ఐ సుభాష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### మొగుడంపల్లి తహసీల్దార్‌గా శ్రీనివాస్

జహీరాబాద్, ఏప్రిల్ 7: మొగుడంపల్లి తహసీల్దార్‌గా సోమవారం శ్రీనివాస్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.



బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

### అందోల్ తహసీల్దార్‌గా ఉమాశంకర్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఉమాశంకర్

అందోల్, ఏప్రిల్ 7 : అందోల్ నూతన తహసీల్దార్‌గా ఉమాశంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన విష్ణుసాగర్ మనూర్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఉమాశంకర్ వచ్చారు.

### అమీన్‌పూర్ తహసీల్దార్‌గా వెంకటస్వామి

అమీన్‌పూర్ ఏప్రిల్ 7 : అమీన్‌పూర్ తహసీల్దార్‌గా వెంకటస్వామి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపల్, మండలంలో ఉన్నటువంటి తమ పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే విధంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం సిబ్బంది, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.



అమీన్‌పూర్ తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

సేంద్రియ ఎరువుల వినియోగంపై

## రైతులకు అవగాహన

జహీరాబాద్, ఏప్రిల్ 7 : మండలంలోని రంజోల్ గ్రామాన్ని శుక్రవారం కొండ లక్ష్మణ్ ఉద్యాన వన కళాశాల విద్యార్థులు సందర్శించారు. నాణ్యమైన విత్తనాలతో పంటల సాగు, సేంద్రియ ఎరువుల వినియోగం, ఆశించే తెగుళ్ల, చీడపురుగుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



రంజోల్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు